క్లుప్తంగా

పాఠ్య పుస్తకాలు సీజ్


పుస్తకాలను పరిశీలిస్తున్న ఎంఈఓ రమణమూర్తి, తదితరులు

పూసపాటిరేగ: మండలంలోని రెండు ప్రైవేట్ పాఠశాలల్లో ఉన్న పాఠ్య పుస్తకాలను ఎంఈఓ ఎం. రమణమూర్తి శనివారం సీజ్ చేశారు. ఓ పాఠశాలలో అకడమిక్ పాఠ్య పుస్తకాలతో పాటు ప్రైవేట్ ముద్రణ ఉన్న పుస్తకాలు న్నాయి. అలాగే మరో పాఠశాలలో హిమంసా, మానసా ప్రైవేట్ సంస్థలకు చెందిన పుస్తకా లుండడంతో సీజ్ చేసినట్లు ఎంఈఓ తెలిపారు. తదుపరి ఆదేశాలు ఇచ్చేంతవరకు పుస్తకాలున్న గదులు తెరవవద్దని ఆయా పాఠశాలల యాజమాన్య ప్రతినిధులకు స్పష్టం చేశారు. ఆయన వెంట కోనాడ జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం చలం ఉన్నారు.

ఆర్థిక సాయం


బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తున్న ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు, తదితరులు

డెంకాడ: మండలంలోని చొల్లంగిపేట రెల్లిపేటలో అగ్ని ప్రమాదంలో ఇళ్లు కోల్పోయిన బాధిత కుటుంబాలకు ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు ఆర్థిక సహాయం చేశారు. ఒక్కో బాధితుడికి వెయ్యి రూపాయల నగదు శనివారం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కోరాడ కనకరాజు, ఎంపీటీసీ సభ్యుడు గుడివాడ కిరణ్, వైఎస్సార్‌సీపీ నాయకులు తొత్తడి శ్రీను, డీలర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

జూదరుల అరెస్ట్

డెంకాడ: మండలంలో ని మోదవలస పంచాయతీ పరిధి వల్లూరు ప్రాంతంలో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై ఎస్సై మహేష్ ఆధ్వర్యంలో సిబ్బంది శనివారం దాడి చేశారు. ఈ సందర్భంగా ఆరుగు రు జూదరులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి 1,75,070 రూపాయ ల నగదు, ఆరు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేష్ తెలిపారు.

పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధుల నివారణ


డెంకాడ పీహెచ్‌సీలో రికార్డులు పరిశీలిస్తున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి భాస్కరరావు

డెంకాడ: పరసరాల పరిశుభ్రతతో పలు రకాల వ్యాధులను నివారించవచ్చని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి ఎస్.భాస్కరరావు అన్నారు. మండలంలోని పెదతాడివాడ వెల్‌నెస్ సెంటర్‌ను శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు వీధుల్లో పర్యటించి పరిసరాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లోనే రోగులకు వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వ ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. అలాగే ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం డెంకాడ పీహెచ్‌సీని సందర్శించి, రికార్డులు పరిశీలించారు. కార్యక్రమంలోడాక్టర్ ఎం.పావని, సీహెచ్ఓ యాసయ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సగర్వంగా నిలబడినది

- నూతన పాఠశాల భవనాన్ని ప్రారంభించిన మంత్రి బొత్స
- రూ. 25 లక్షలతో భవన నిర్మాణానికి సహకరించిన కోలగట్ల కుటుంబ సభ్యులు


తరగతి గదిని ప్రారంభిస్తున్న మంత్రి బొత్స సత్యనారాయణ, పక్కనే ఎమ్మెల్యే కోలగట్ల, మేయర్ విజయలక్ష్మి, కలెక్టర్ నాగలక్ష్మి, తదితరులు



అందంగా ముస్తాబైన హయగ్రీవ పాఠశాల


ఆకట్టుకునే తరగతి గది

విజయనగరం: నగరంలోని 23వ డివిజన్ అగ్నిమాపక కేంద్రం సమీపంలో అత్యాధునికంగా అభివృద్ధి చేసిన కోలగట్ల లక్ష్మీ సన్యాసిరాజు హయగ్రీవ ప్రాథమిక పాఠశాలను మంత్రి బొత్స సత్యనారాయణ, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి శనివారం ప్రారంభించారు. జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, కలెక్టర్ నాగలక్ష్మి .ఎస్, మేయర్ విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో మంత్రి బొత్స మాట్లాడుతూ, గతంలో 30 మంది విద్యార్థులు, ఇద్దరు ఉపాధ్యాయులతో హయగ్రీవ పాఠశాల ఉండేదని, 2019–20 సంవత్సరంలో పాఠశాల భవనాలు పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయన్నారు. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులను సమీపంలోని కృష్ణా ప్రాథమిక పాఠశాలకు తరలించినట్లు చెప్పారు. అయితే పాఠశాల విషయాన్ని తెలుసుకున్న కోలగట్ల కృష్ణారావు కుటుంబ సభ్యులు ముందుకు వచ్చి వారి తల్లిదండ్రులైన కీర్తిశేషులు కోలగట్ల సన్యాసిరాజు, లక్ష్మి జ్ఞాపకార్థం రూ.25 లక్షలతో కొత్త భవనాలు నిర్మించారని తెలిపారు. కౌన్సిల్ తీర్మానం మేరకు పాఠశాలకు లక్ష్మీ సన్యాసిరాజు హయగ్రీవ పేరు మార్చినట్లు చెప్పారు. ఇన్నాళ్లకు మళ్లీ పాఠశాల పునఃప్రారంభం కావడం, పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దడానికి కోలగట్ల కుటుంబ సభ్యులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కార్పొరేషన్ కమిషనర్ ఆర్. శ్రీరాములనాయుడు, డిప్యూటీ మేయర్లు కోలగట్ల శ్రావణి, ముచ్చు లయాయాదవ్, తహసీల్దార్ కోరాడ శ్రీనివాసరావు, పాఠశాల పునర్నిర్మాణ దాతలు కోలగట్ల కృష్ణారావు, ప్రముఖ న్యాయవాది కోలగట్ల తమన్నశెట్టి, ఏఎంసీ చైర్‌పర్సన్ శశిభార్గవి, ఫ్లోర్‌లీడర్ ఎస్‌వీవీ రాజేష్, వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షుడు ఆశపు వేణు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, ఎంఈఓ రాజు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షపై అవగాహన తప్పనిసరి


మాట్లాడుతున్న జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాసరావు, తదితరులు

పూసపాటిరేగ: జగనన్న సురక్ష కార్యక్రమంపై సచివాలయ ఉద్యోగులు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని జేసీఎస్ కన్వీనర్ మహంతి శ్రీనివాసరావు అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులు, వీఆర్‌ఓలు, సచివాలయం ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఇంటికీ కావాల్సిన అవసరాలను గుర్తించి సచివాలయంలో దరఖాస్తు చేసి పత్రాలు మంజూరు చేయించాలన్నారు. జూలై 1వ తేదీ నుంచి ప్రారంభమయ్యే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శాంతకుమారి, తహసీల్దార్ ఇ.భాస్కరరావు, ఎంపీడీఓ జి.రామారావు, డీటీ లావణ్య, ఏపీఓ రత్నమాల, ఈఓపీఆర్‌డీ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

రాహుల్‌గాంధీ నాయకత్వాన్ని బలపరుద్దాం..

డెంకాడ: చేయి చేయి కలుపుదాం.. రాహుల్‌గాంధీ నాయకత్వాన్ని బలపరుద్దామని డీసీసీ అధ్యక్షుడు సరగడ రమేష్‌కుమార్ అన్నారు. మండలంలోని డెంకాడ, చందకపేట గ్రామాల్లో సరగడ రమేష్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సూరిబాబు, రమణ, అప్పలరెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

సంస్కృత కళాశాలలో ఆన్‌లైన్ ప్రవేశాలు

విజయనగరం టౌన్: మహారాజా ప్రభుత్వ సంస్కృత కళాశాలలో 2023–24 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్ ఉత్తీర్ణులైన వారందరూ బీఏ (ఓఎల్) తెలుగు, సంస్కృతం, బీఎస్సీ కంప్యూటర్ విభాగాలలో ప్రవేశాలకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ పి. గౌరీశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వినూత్న పద్ధతుల్లో పరిశోధనలు


చాన్స్‌లర్ పట్టనాయక్‌ను సన్మానిస్తున్న టెక్కలి వర్సిటీ ప్రతినిధులు

- సెంచూరియన్ విశ్వ విద్యాలయాల చాన్స్‌లర్ పద్మశ్రీ పట్టనాయక్

నెల్లిమర్ల రూరల్: ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని వినూత్న పద్ధతుల్లో పరిశోధనలు జరపాలని సెంచూరియన్ విశ్వ విద్యాలయాల చాన్స్‌లర్ పద్మశ్రీ డాక్టర్ డీపీ పట్టనాయక్ పిలుపునిచ్చారు. ఈ నెలాఖరు నాటికి చాన్స్‌లర్ పదవీ కాలం ముగియనుండడంతో వర్సిటీ ప్రతినిధులు శనివారం ఆయన్ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పద్మశ్రీ డాక్టర్ పట్టనాయక్ మాట్లాడుతూ, అధ్యాపకులు ఉన్నతమైన ఆలోచనలతో ముందడుగు వేయాలన్నారు. ప్రతిరోజూ కొత్త విషయాలను తెలుసుకొని విద్యార్థులకు వివరణాత్మకమైన బోధన అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో వీసీ ప్రొఫెసర్ జీఎస్ఎన్ రాజు, భువనేశ్వర్ క్యాంపస్ రిజిస్ట్రార్ సుప్రియా పట్టనాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

- మండల ప్రత్యేకాధికారి సుధారాణి

భోగాపురం: జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేకాధికారి సుధారాణి అధికారులకు సూచించారు. హౌసింగ్ డే కార్యక్రమంలో భాగంగా ఎంపీడీఓ అప్పలనాయుడుతో కలిసి మండలంలోని ముక్కాం పంచాయతీ జగనన్న కాలనీలో చేపడుతున్న ఇళ్ల నిర్మాణాలను శనివారం పరిశీలించారు. అనంతరం లబ్ధిదారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వం అందజేస్తున్న ఆర్థిక సాయం, ఇసుక, సిమెంట్, ఐరన్ వంటి నిర్మాణ సామాగ్రితో నిర్మాణాలు వేగవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ సురేష్, తహసీల్దార్ బంగార్రాజు, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు, సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

జూలై నెలాఖరులోగా..

నెల్లిమర్ల రూరల్: జూలై నెలాఖరులోగా జగనన్న హౌసింగ్ లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని మండల ప్రత్యేకాధికారి ఎస్వీ రమణమూర్తి సూచించారు. మండలంలోని దన్నానపేట జగనన్న కాలనీని సందర్శించి, లబ్ధిదారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ హెచ్. భానోజీరావు, హౌసింగ్ డీఈఈ మురళీమోహన్, సర్పంచ్ గేదెల రామచిరంజీవి, గ్రామ పెద్దలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


నెల్లిమర్ల రూరల్: దన్నానపేటలో జగనన్న లే అవుట్‌ను పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి రమణమూర్తి, తదితరులు

జగనన్న ఆణిముత్యాలుకు సత్కారం


భోగాపురం: విద్యార్థుల తల్లిదండ్రులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు, వైఎస్సార్‌సీపీ నాయకులు

డెంకాడ: మండలంలోని గుణుపూరుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో భాగంగా పదో తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన వారికి సర్పంచ్ పైల ముత్యాలరావు శనివారం నగదు బహుమతులు అందజేసి, సత్కరించారు. కార్యక్రమంలో హెచ్ఎం,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యారంగానికి పెద్దపీట..

భోగాపురం: ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తోందని హెచ్ఎం శ్రీనివాసరావు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి ఫలితాల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కొమ్మూరు సుభోషణరావు, పడాల శ్రీనివాసరావు, పడాల భానుప్రకాష్, రౌతు వాసు, ఉపాధ్యాయులు ముద్దన శ్రీనివాసరావు, పీడీ రాజు(చిన్నారి), ఆళ్ల శ్రీనివాసరావు, పీఎంసీ చైర్‌పర్సన్ పుష్పలత, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


పూసపాటిరగే: అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న ఎంపీపీ కల్యాణి, తదితరులు

ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాలి..

పూసపాటిరేగ: విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాలని ఎంపీపీ మహంతి కల్యాణి అన్నారు. మండలంలోని పతివాడ, పసపాం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమాలు నిర్వహించి పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను సత్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పతివాడ అప్పలనాయుడు, పాఠశాల హెచ్ఎం సీహెచ్ అరుణకుమారి, పతివాడ సత్యం, కంది రమణ, తాడిశెట్టిబాబు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- డిప్యూటీ మేయర్లు లయాయాదవ్, కోలగట్ల శ్రావణి

విజయనగరం: పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని నగర డిప్యూటీ మేయర్ ముచ్చు లయాయాదవ్, జోనల్ ఇన్‌చార్జ్‌లు బొద్దాన అప్పారావు, ఎం. బాలబ్రహ్మరెడ్డి అన్నారు. నగరంలోని 33వ డివిజన్ పరిధి బాలాజీనగర్ ముచ్చువాని చెరువుగట్టు నుంచి శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. నగర డిప్యూటీ మేయర్లు కోలగట్ల శ్రావణి, లయాయాదవ్ ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు కచ్చితంగా అందుతాయని కోలగట్ల శ్రావణి భరోసా ఇచ్చారు. అనంతరం డిప్యూటీ మేయర్ ముచ్చు లయాయాదవ్, జోనల్ ఇన్‌చార్జ్‌లు బొద్దాన అప్పారావు, ఎం. బాలబ్రహ్మరెడ్డి మాట్లాడుతూ, ఈ కార్యక్రమంలో భాగంగా సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమ పాలన అందిస్తుంటే.. స్థానికంగా డిప్యూటీ స్పీకర్, నియోజకవర్గ శాసనసభ్యుడు కోలగట్ల మౌలిక సదుపాయాలు కల్పనకు అధిక ప్రాధాన్యమిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్‌పర్సన్ నడిపేన శశిభార్గవి, కార్పొరేటర్ జీవీ రంగారావు, డివిజన్‌స్ నాయకులు, పలు శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ మేయర్లు

రెండు రోజుల్లోనే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

విజయనగరం రూరల్: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంతో జొన్నవలసలో ఎప్పటి నుంచో నెలకొన్న విద్యుత్ లో ఓల్టేజీ సమస్య తీరింది. మండలంలోని జొన్నవలసలో ఐదు రోజులుగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈక్రమంలో లో ఓల్టేజీ సమస్య గురించి చెప్పిన రెండు రోజుల్లోనే కొత్త ట్రాన్స్‌ఫార్మర్ వేయించి ఎమ్మెల్యే కోలగట్ల సమస్య పరిష్కరించారు. శనివారం కూడా ఎమ్మెల్యే కోలగట్ల, తదితరులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పాలనపై ఆరా తీశారు. రానున్న ఎన్నికల్లో కూడా సంక్షేమ పాలన అందిస్తున్న జగన్ మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు కెల్ల శ్రీనివాసరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ నడిపేన శ్రీనివాసరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు కెల్ల త్రినాథ్, సర్పంచ్ కంది రమాదేవి, మాజీ అధ్యక్షుడు మజ్జి అప్పారావు, కంది గణపతి, ఎంపీడీఓ గంటా వెంకటరావు, మండల శాఖ అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


లబ్ధిదారులతో మాట్లాడుతున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల